keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
శుక్రవారం 19, జనవరి 2023 పేజీలు 02

# మంత్రి గంగులకు సన్మానం

**కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అద్భుతంగా ఉన్నాయని తమిళనాడు ఎమ్మెల్యేల బృందం మంత్రి గంగులను అభినందించారు. తెలంగాణ లో ప్రభుత్వం చేపడుతున్న దళితబందు మరియు ఎస్సీ సబ్ ప్లాన్ పథకాలపై అవగాహన కోసం కరీంనగర్ విచ్చేసిన తమిళనాడు ఎమ్మెల్యేలు నగరంలో మంత్రి గంగుల కమలాకర్ గారిని కలిశారు..



మంత్రి గంగుల కమలాకర్ ను సన్మానిస్తున్న ఎమ్మెల్యేలు

# ఆరోగ్యవంతమైన తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి**
**గంగుల కమలాకర్**
**జిల్లా వ్యాప్తంగా కంటివెలుగు ప్రారంభం**

**కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్**

పేదలకు మెరుగైన వైద్యం, నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం కరీంనగర్ పట్టణం ఇందిరానగర్ 42వ డివిజన్ లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, కంటివెలుగు శిబిరంలో కంటి పరీక్షలను చేయించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, రెక్కాడితె గాని డోక్కడాని పేద ప్రజల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. అదే విధంగా పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం అందించే దిశగా ఆలోచించండం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో అరోగ్య నగరాలు రూపాంతరం చెంది ప్రజలు అరోగ్యంగా ఉండాలనే దిశగా భారత దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రధాన, ప్రాథమిక మరియు సామాజిక ఆసుపత్రులతో పాటు వైద్యాన్ని మరింత చేరువ చేసేలా బస్తి దవాఖానాలను ఏర్పాటు చేశామని దీనిలో భాగంగా ఇప్పటి వరకు నాలుగు బస్తీ దవాఖానాలను జిల్లాలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. దృష్టి లోపంతో ఎవరు ఇబ్బందులు ఎదుర్కోకుండా రాష్ట్ర వ్యాప్తంగా కంటివెలుగు కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, మొదటి విడతలో నిర్వహించిన కంటివెలుగు తో 5లక్షల 49 వేల మందికి కంటిపరీక్షలను నిర్వహించి సుమారు 76వేల మందికి కళ్లాద్దాలను అందించడం జరిగిందని, 7800 మందికి ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు. రెండవ విడత కంటివెలుగు 100 పనిదినాల కార్యక్రమ నిర్వహాణకు ప్రణాళికను రూపొందించు కోవడం జరిగిందన్నారు. రెండవ విడత కంటివెలుగు కార్యక్రమం ద్వారా చూపు మందగించిన వారికి పైసా ఖర్చు లేకుండా కంటివెలుగు శిభిరాల రూపంలో మీ వద్దకె వచ్చి కంటి పరీక్షలను నిర్వహించడంతో పాటు చూపు మందగించిన వారికి వెంటనే రీడింగ్ కళ్లాద్దాలను పరీక్షలు పూర్తయిన 5 నిముషాల లోపే అందించడం జరుగుతుందని, సమస్య మరిఎక్కువగా ఉన్నవారికి ప్రిస్క్రైబ్డ్ కళ్లాద్దాలను శిభిరం నుండే ఆర్డర్ చేసి ఆశా, ఎఎన్ఎంల ద్వారా ఇంటికే పంపించడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్ అవసరం ఉన్నవారికి మెరుగైన వైద్యం కొరకు ఆసుపత్రులకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ డివిజన్ లో నిర్వహించిన శిభిరంలో కంటిపరీక్షకు హజరు కాలేని వారు ఆదార్ కార్డు సహాయంతో మరోచోట కూడా పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. త్వరలో ఇంటింటి సర్వే ద్వారా పూర్తి వైద్య వివరాలను సేకరించి వారి ఆరోగ్య వివరాలు నమోదు చేసేలా ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని, దీని ద్వారా అత్యవసర వేళలలో ఈ వివరాల ఆధారంగా మెరుగైన వైద్యసహాయాన్ని మరింత వేగవంతంగా ఆందించగలుగుతామని పేర్కొన్నారు. కంటిపరీక్షలు చేయించుకున్న వారికి రీడింగ్ అద్దాలనుమంత్రి అందజేశారు. నగర మెయర్ వై. సునీల్ రావు మాట్లాడుతూ, రెండవ విడత కంటివెలుగు కార్యక్రమం ద్వారా కరీంనగర్ పట్టణంలోని 60 డివిజన్ లకు గాను మొదటగా 13 డివిజన్ లలో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి డివిజన్ లో 15 రోజుల పాటు కంటివెలుగు శిభిరాలను నిర్వహి రెండవ విడత కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి గాను ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టచర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కోన్నారు.

జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా కంటిచూపు కొరకు ప్రత్యేకంగా కార్యక్రమాలను ఏర్పాటు చేయలేదని, రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా 2018లో మొదటి విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కోన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, డిప్యూటి మెయర్ చల్లా స్వరూపారాణి హరిశంకర్,నగర మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, వైద్యశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేశం, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జువేరియా, జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ రత్నమాల, కార్పొరేటర్లు మేచినేని వనజ అశోక్ రావు, కళ్యాణి, గుగ్గిళ్ళ జయశ్రీ తదితరులు పాల్గోన్నారు.







# తారు రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం



**మానకొండూర్, కెరటం న్యూస్**

తిమ్మాపూర్ మండలంలోని మన్నెంపల్లి నుంచి ఇందిరానగర్ వెళ్లే రోడ్డు ఇటీవలి వర్షాలకు గుంతలమయమైంది. రెండు గ్రామాలకు రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. సమస్యను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకెళ్లగా మరమ్మతులకు నిధులు మంజూరు చేశారు. దీంతో మరమ్మతు పనులను సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే చొరవతో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించినట్లు తెలిపారు రసమయి అన్న మాట ఇస్తే పని జరిగేవరకు నిద్ర పొదని మరొకసారి నిరూపించుకున్నారు .రోడ్డు పనులకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రసమయి గారికి, జెడ్పీటీసీ ఇ నుకొండ శైలజ జితేందర్ రెడ్డి,ఎంపీపీ కేతిరెడ్డీ వనిత దేవేందర్ రెడ్డి గార్లకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ లావరెడ్డి, వార్డు సభ్యులు పార్నంది సంపత్,నాయకులు జగదీష్, సురేష్, శేఖర్, కొలిపాక శ్యామ్,బినపల్లి రాకేష్, సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో అగ్ర స్థానంలో తెలంగాణ

**చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**కరీంనగర్ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవాలనే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం అత్యున్నత స్థానంలో నిలిచిందని చొప్పదండి ఎమ్యేల్యే సుంకే రవిశంకర్ అన్నారు. గురువారం చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ను సందర్శించిన తమిళనాడు శాసనసభ్యుల బృందానికి తెలంగాణలో నెలకొన్న పరిస్థితులు, గడించిన అభివృద్ధి గురించి చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం అనంతరం ప్రతి రంగంలో అభివృద్ధిని సాధించడం జరిగిందని, నీరు లేక పంట పొలాలు బీడు భూములుగా మారుకుండా కాళేశ్వరం వంటి ప్రాజెక్టు నిర్మాణంతో అన్ని కాలాల్లో అద్భుతమైన పంటలను సాగుచేసుకునే స్థాయికి తెలంగాణ ఎదిగిందన్నారురాష్ట్రంలో ప్రవేశపెడుతున్న ఆసరా పించన్, కంటివెలుగు, దళితబందు మొదలగు పథకాలను, సాదించిన ప్రగతిని గురించి బృందానికి వివరించారు.



రుక్మాపూర్ సైనిక్ పాఠశాలను తెలంగాణ ప్రభుత్వమే అభివృద్ధి చేసి విద్యార్థులకు బంగారు భవిష్యత్తుకు మూలాదారంగా నిలిచిందన్నారు. అనంతరం సైనిక్ పాఠశాల అభివృద్ధి, నిర్వహణ గురించి పాఠశాల ప్రిన్సిపల్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేశారు. మద్యాహ్న భోజనం సైనిక్ స్కూల్ విద్యార్థులతో పాటు చేసి వారి అనుభవాలను గురించి తమిళనాడు బృందం తెలుసుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్సి కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, తమిళనాడు విసికే పార్టీ కటుమర్కరోలి నియోజక వర్గం ఎమ్మెల్యే సింథన్ సెల్వన్, తిరుపోరూర్ ఎమ్మెల్యే ఎస్.ఎస్. బాలాజీ, చెన్నై ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాః రిచర్డ్ దేవదాస్, ఇతర సభ్యులు, ఎస్సి కార్పోరేషన్ అధికారి నాగార్జున తదితరుల పాల్గోన్నారు.